
నమస్తే తెలంగాణ
భద్రాద్రి కొత్తగూడెం
5 | ఖమ్మం, సోమవారం 1 ఏప్రిల్ 2024 | BHADRADRI KOTHAGUDEM


ఎండిన వరిపంట

- పంటలు ఎండుతున్నా కనికరంలేని కాంగ్రెస్ పాలకులు
- ఎకరాకు రూ.30 వేలు నష్టపరిహారం ఇవ్వాలి
- రైతుల సమస్యలపై నిరంతరం పోరాడుతాం..
- ఎంపీలు నామా, వద్దిరాజు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్
- పాలేరు, నేలకొండపల్లి మండలాల్లో బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం పర్యటన

# పాలేరు జలాశయాన్ని సాగర్ జలాలతో నింపాలి


ఎండిన పంటలు పరిశీలిస్తున్న ఎంపీలు నామా, వద్దిరాజు, ఎమ్మెల్సీ తాతా మధు, జడ్పీచైర్మన్ కమల్‌రాజు

ఖమ్మం, నమస్తే తెలంగాణ ప్రతినిధి/ కూసుమంచి, మార్చి 31 : నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా పాలేరు రిజర్వాయర్ నింపి జిల్లా రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించాలని బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి బృందం డిమాండ్ చేసింది. పొట్టకొచ్చిన వరిచేలు సాగు నీరు లేక ఎండిపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తున్నదని, రైతుల పట్ల ఏమాత్రం కనికరం లేకుండా వ్యవహరిస్తున్నదని, ఖమ్మం జిల్లా ప్రజలకు మార్చిలోనే మంచినీటి కష్టాలు తప్పడంలేదని మండి పడింది. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధు ఆధ్వర్యంలో ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య, మదన్ లాల్, చంద్రావతి, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమ ల్‌రాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూ షణం తదితరుల బృందం ఆదివారం పాలేరు నియోజ కవర్గంలోని పాలేరు రిజర్వాయర్, నేలకొండపల్లి మండ లంలో ఎండిపోయిన పంటలను పరిశీలించింది. తొలుత పాలేరు రిజర్వాయర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ, బీఆర్ఎస్ లోక్‌సభ పక్ష నేత నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ గతేడాది ఇదే సమ యంలో కళకళలాడుతున్న రిజర్వాయర్ ఈసారి డెడ్ స్టోరేజీ లెవల్‌కు పడిపోవడానికి ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడమే కారణమన్నారు. రైతులు దుర్భర పరిస్థితుల్లో ఉన్నా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదని, సాగునీరు అందిస్తామం టేనే యాసంగి పంటలు రైతులు వేసుకున్నారని, ఒకటి, రెండు తడులు ఇచ్చినా జిల్లాలో వేలాది ఎకరాల పంట చేతికి వచ్చేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం ఎకరా నికి రూ.30 వేలు చొప్పున పంట నష్టపోయిన రైతు లకు చెల్లించాలని ఎంపీ వద్దిరాజు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ డిమాండ్ చేశారు. అనంతరం నేల కొండపల్లి మండలంలోని సింగిరెడ్డిపాలెంలో ఎండిపో యిన రైతుల పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు తమ ఆవేదనను, ఆందోళనను పార్టీ నేతలముందు వెలిబుచ్చారు. బోదులబండకు చెందిన ధనమూర్తి అనే రైతు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేసి తప్పుచేశామని, మూడునెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వ అసలు రంగు బయటపడిందని, రైతులను కనీసం ఆదుకునే ప్రయత్నం ప్రభుత్వం చేయడంలేదని తాము ఐదెకరాల్లో వేసిన వరి పూర్తిగా ఎండిపోయిందన్నారు. గతంలో ఈ తరహా దుర్భర పరిస్థితులు ఈ ప్రాంత రైతులు ఎప్పుడూ ఎదుర్కొనలేదని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న భ్రమలు తొలగిపోయాయని అన్నారు. బీఆర్ఎస్ ప్రతి నిధి బృందం రైతును ఓదార్చి పార్టీ అండగా ఉంటుం దని, కాంగ్రెస్ పార్టీ వైఖరి పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీ ఆర్ అండగా ఉంటారని వారి సమస్యలను పరిష్కరిం చేందుకు పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్ వారికి ధైర్యం చెప్పి బీఆర్ఎస్ రైతుల తరపున పోరాటానికి సిద్ధంగా ఉందని, సాగర్ నీటితో పాలేరు జలాశయాన్ని నింపే వరకూ ఊరుకునేదిలేదని, అలాగే రైతుబంధు వేస్తా మని రైతులను మభ్యపెట్టడం తప్ప ఇప్పటివరకు అనే కమంది రైతులకు వేయలేదని పలువురు రైతులు మధుకు వివరించారు. రైతు సమస్యలపై తాము పోరా డుతామని, రైతుబంధు పడేంతవరకూ ప్రభుత్వంపై వివిధ రూపాల్లో ఆందోళన నిర్వహిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, డాక్టర్ బానోత్ చంద్రావతి, మదన్ లాల్, మెచ్చా నాగేశ్వరరావు, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణు, వేముల వీరయ్య, ఉన్నం బ్రహ్మయ్య, పాషబోయిన వీరన్న, కార్యదర్శి ఆసిఫ్ పాషా, నాయకులు మల్లీడి వెంకన్న, చాట్ల పరశురాం, జర్పుల బాలాజీ, ఆర్మీ రవి, మట్టా వెంకటేశ్వర్లు, కిషన్, రాయభారపు రమేశ్, కాసాని సైదులు, ఉపేంద్రాచారి, బాలకృష్ణ, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.


నీరు లేక ఎండిపోయిన పాలేరు రిజర్వాయర్


పాలేరు రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న ఎంపీలు నామా, వద్దిరాజు, మాజీ మంత్రి పువ్వాడ, ఎమ్మెల్సీ తాతా మధు, జడ్పీ చైర్మన్ కమల్‌రాజు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర, చంద్రావతి, మదన్‌లాల్, ఇతర నాయకులు కూరాకుల తదితరులు

# పోడు భూములపై గిరిజనుల మధ్య వాగ్వాదం

## అడ్డుకునేందుకు వెళ్లిన పోలీసులపై దాడి


అడవిలో గుమికూడిన గిరిజనులు

సత్తుపల్లి, మార్చి 31 : మండలంలోని బుగ్గ పాడు పంచాయతీ పరిధిలో గల చంద్రాయపా లెంలో పోడుభూముల విషయంలో ఆదివారం గిరిజనుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.. అడ్డుకునేందుకు వెళ్లిన పోలీసులపై గిరిజనులు దాడికి పాల్పడ్డారు. వివరాల్లోకెళ్తే.. బుగ్గపాడు రెవెన్యూ పరిధిలోని చంద్రాయపాలెంలో గతంలో గిరిజనులకు పోడుపట్టాలు ఇవ్వడంతో అప్పటినుంచి చంద్రాయపాలెం గిరిజనులు ఆ భూమిని సాగుచేసుకుంటున్నారు. అయితే శని వారం ఆ భూమిలో బుగ్గపాడు తదితర ప్రాంతాల గిరిజనులు వెళ్లి భూమిని చదును చేస్తుండడంతో చంద్రాయపాలెం గిరిజనులు వెళ్లి అడ్డుకున్నారు. 30ఎకరాల్లో ఉన్న ఆ భూమి తమ దంటే తమదని గొడవకు దిగారు. దీంతో గ్రామా నికి చెందిన ఓ వ్యక్తి పోలీసులకు సమాచారం అందించడంతో సీఐ కిరణ్ తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇరువర్గాలను విడదీసే ప్రయత్నం చేయగా ఒక్కసారిగా బుగ్గపా డుకు చెందిన గిరిజనులు పెద్దఎత్తున పోలీసులపై దాడిచేసి తీవ్రంగా కొట్టడంతో సీఐ కిరణ్‌తో సహా మరో ముగ్గురు పోలీసులకు గాయాలయ్యాయి. అప్పటికే 300మందికి పైగా గిరిజనులు చుట్టు ముట్టి పోలీసులపై దౌర్జన్యానికి దిగడంతో వెనక్కు తిరిగి వచ్చిన పోలీసులు ఏసీపీ అనిశెట్టి రఘు ఆధ్వర్యంలో సబ్‌డివిజన్‌లోని పోలీసులతో కలిసి చంద్రాయపాలెం వెళ్లి దౌర్జన్యానికి దిగిన 30 మందికి పైగా గిరిజనులను గుర్తించి అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఏసీపీ అనిశెట్టి రఘు, ఎఫ్‌డీవో మంజుల, ఎఫ్ఆర్వో స్నేహల తలు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీ క్షించారు.

### ఎన్నో ఏళ్లుగా పంచాయతీ...

చంద్రాయపాలెం అటవీపరిధిలో ఎన్నో ఏళ్లుగా ఈ భూమి పంచాయతీ వివాదం తలెత్తుతూనే ఉంది. 400 ఎకరాలు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు హయాంలో పట్టాలిచ్చా రంటూ గిరిజనులు పేర్కొంటుంటగా దానిలో 30 ఎకరాల భూమికి సంబంధించి వివాదం నెల కొంది. అప్పటినుంచి చంద్రాయపాలెం, బుగ్గ పాడు గ్రామాల గిరిజనుల మధ్య ఈ భూమికి సంబంధించి వాగ్వాదం చోటుచేసుకుంటూనే ఉంది. శనివారం ఇరు గ్రామాలకు చెందిన గిరిజ నులు స్టేషన్‌కు చేరుకుని ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకోగా వారంరోజుల్లో సమస్య పరిష్కరిస్తామని సీఐ కిరణ్ హామీ ఇచ్చి పంపించినప్పటికీ తిరిగి ఆది వారం పెద్దఎత్తున ఆ గ్రామాల గిరిజనుల మధ్య గొడవ జరిగి చివరకు పోలీసులపైనే దౌర్జన్యానికి పాల్పడ్డారు.

# ఎంపీ నామా కారు తనిఖీ

కూసుమంచి, మార్చి 31 : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లా సరిహద్దు నాయకన్‌గూడెం టోల్‌ప్లాజా వద్ద ఏర్పాటుచేసిన చెక్‌పోస్టులో బీఆర్ఎస్ పార్టీమెంటరీ పార్టీ నేత, ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వాహనాన్ని పోలీసులు ఆదివారం తనిఖీ చేశారు. పాలేరు రిజర్వాయర్, నేలకొండపల్లిలో ఎండిన పంటల పరిశీలనకు వచ్చిన నాయకుల వాహనాలను తనిఖీ చేశారు.


నాయకన్‌గూడెం చెక్‌పోస్టు వద్ద ఎంపీ నామా కారును తనిఖీ చేస్తున్న పోలీసులు

# ఈస్టర్ వేడుకలు


చర్చి కాంపౌండ్‌లో..



ఖమ్మం, మార్చి 31: ఈస్టర్ వేడుకలు ఆదివారం సంబురంగా జరిగాయి. ఏసుప్రభు సమాధి నుంచి సజీవుడై పునరుద్ధానం చెందిన రోజును ఈస్టర్‌గా విశ్వాసులు ఆదివారం జరుపుకున్నారు. నగరంలోని చర్చి కాంపౌండ్ సీఎస్ఐ చర్చిలో ఆదివారం తెల్లవారు జాము నుంచి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రెవరెండ్ పాస్టర్ శివం తదితరులు పాల్గొన్నారు. వైరా రోడ్‌లోని ఆర్‌సీఎం చర్చిలో శనివారం అర్ధరాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈస్టర్ దైవ సందేశాన్ని ఫాదర్ రెవరెండ్ సురేష్ కుమార్ అందించారు. ఫాదర్ బాలశౌరి, ఫాదర్ పీటర్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కరుణగిరి ఆర్‌సీఎం చర్చిలో బిషప్ రెవరెండ్ ఉడముల బాల, కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మాథ్యూ వరప్రసాద్ రాజు ప్రత్యేక దైవ సందేశాన్ని భక్తులకు అందించారు. మౌంట్ ఫోర్ట్ ఆర్‌సీఎం చర్చిలో ఫాదర్ లాజర్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చ్ కాంపౌండ్ సీఎస్ఐ చర్చిలో గ్రూప్ చైర్మన్ రెవరెండ్ విశ్వం ఈస్టర్ శుభ సందేశాన్ని అందించారు. ఎన్ఎస్‌పీ కాలనీ హోలీ ట్రినిటీ చర్చ్, ఇందిరానగర్ కాలనీ సీఎస్ఐ చర్చ్, పార్సీ బంధం సీఎస్ఐ చర్చ్, ఇండిపెండెంట్ చర్చిలలో ఈస్టర్ వేడుకలు జరిగాయి. రోటరీ నగర్‌లోని గుడ్ షెఫర్డ్ చర్చిలో రెవరెండ్ సత్యపాల్ ప్రత్యేక సందేశాన్ని అందించారు.


సందేశాన్ని అందిస్తున్న దైవ సేవకుడు


జీసస్‌గ్రేస్ టైమ్స్ చర్చిలో..


బైబిల్ చదువుతున్న యువతి


ప్రార్థన చేస్తున్న పాస్టర్

# చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం

- జిల్లాలో ముగ్గురు మంత్రులున్నా సాగు, తాగునీరు కరువు
- పంటలు ఎండిపోతున్నా పట్టించుకునే నాథుడు లేడు
- రైతుల పక్షాన బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుంది
- పార్లమెంట్ ఎన్నికల్లో నామాను భారీ మెజార్టీతో గెలిపించాలి
- విలేకరుల సమావేశంలో ఎంపీలు వద్దిరాజు, నామా, మాజీ మంత్రి పువ్వాడ, ఎమ్మెల్సీ తాతా మధు



మాట్లాడుతున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, మార్చి 31 : ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించలేని చేతకాని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా ఎండిపో తున్న పంటలను పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ జిల్లా నాయకులు ధ్వజమెత్తారు. ఆదివారం ఖమ్మం నగరం లోని తెలంగాణభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ లోక్‌సభా పక్షనేత, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యుడు వద్ది రాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కు మార్, పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూ దన్ మాట్లాడారు.

### ఎకరాకు రూ.30 వేలు నష్టపరిహారం ఇవ్వాలి
**– మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

కేసీఆర్ అంటేనే కాలువలు, చెరువులు, నదులు అని ఆయన లేకపోతే నీటిఎద్దడి వస్తుందని కేవలం 4 నెల ల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించిందని రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. కేవలం ఇది కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనం వల్ల వచ్చిన కరువుగా గుర్తించాలన్నారు. మన చేతుల్లో ఉన్న వ్యవస్థలను మనం 10 ఏళ్లు భద్రంగా కాపాడుకున్నామని అందుకనే కేసీఆర్ పాలనలో కరువులేదన్నారు. నాగార్జునసాగర్‌లో ఉన్న నీటిని తాగునీటి కోసం తీసుకోలేని దుస్థితి ఈ ప్రభుత్వానిది అన్నారు. రాష్ట్రంలో పంటలు ఎండిపోవ డమే కాదు, తాగునీటికి కూడా సమస్యలు వచ్చాయని, గడచిన 10ఏళ్లలో ఎప్పుడైనా ఈ పరిస్థితి వచ్చిందాలేదా అని ప్రజలు ఆలోచన చేయాలని పువ్వాడ అన్నారు. మార్చిలోనే ఈ సమస్య ఉంటే ఏప్రిల్, మేలో ఎంత నీటి ఎద్దడి ఉంటుందో అర్థం చేసుకోవాలన్నారు. తెలంగాణలో ఒక్క నీటి సమస్యే కాకుండా కరెంట్ సమస్య కూడా రాష్ట్రంలో నడుస్తున్నదని, రానున్నరోజుల్లో ఇది తీవ్రం అవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 4నెలలు అవుతున్నా ఇంతవరకు రైతులకు రైతుబంధు పడలేదన్నారు. రైతులకు ఎకరానికి నష్టం కింద రూ.30 వేలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. పాలేరులో కేవలం సగం టీఎంసీ మాత్రమే నీరు ఉన్నాయని ఆ నీరు కేవలం వారంరోజులు మాత్రమే వస్తాయని ఆ తర్వాత జిల్లా ప్రజల పరిస్థితి ఏంటి..? ముందుచూపు లేకపోతే ఇలానే ఉంటుందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నామాను అత్యధిక మెజా ర్టీతో గెలిపించాలన్నారు.

### కేసీఆర్ హయాంలో తెలంగాణ నెంబర్‌వన్
**– ఎంపీ నామా నాగేశ్వరరావు**




తెలంగాణ రైతుబిడ్డగా రైతుల కష్టాలు దగ్గరగా చూసిన వ్యక్తిగా ఇవ్వాళ రాష్ట్రంలో ఉన్న సమస్యలను చూసి చాలా బాధపడుతున్నానని బీఆర్ఎస్ లోక్‌సభా పక్షనేత, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. జిల్లా ప్రజలకు రైతుబిడ్డగా సాయం చేద్దామని మాత్రమే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పు చేశామని రైతులు ఇప్పుడు తలలు పట్టుకుం టున్నారని అన్నారు. పంట పొట్ట దశకు వచ్చిందని ఒక్క తడి నీరు వదిలి ఉంటే పంట చేతికి వచ్చేదని నేలకొండ పల్లిలో ఓ రైతు కన్నీరు పెట్టుకున్నాడని పేర్కొన్నారు. కేసీ ఆర్ హయాంలో బియ్యం ఎగుమతుల్లో రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఎలా ముందుకు తీసుకొచ్చామో, రైతుల పక్షాన అలానే నిలుస్తామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో 14 ఎంపీ సీట్లలో బీఆర్ఎస్‌ను గెలిపించి కేసీఆర్‌కు అండగా నిల వాలన్నారు.

### ఖమ్మంజిల్లా గొప్పగా అభివృద్ధి చెందింది
**– ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**

తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ పదేళ్ల పాలనలో చెరువులు, కుంటలు, వాగులు, వంకలు నిండుగా నీళ్లతో కళకళలాడేవని రాజ్యసభ సభ్యుడు వద్ది రాజు రవిచంద్ర అన్నారు. పాలేరు రిజర్వాయర్‌ను తాను 1993 నుంచి చూస్తున్నానని, ఇప్పటి మాదిరిగా ఎప్పుడు కూడా ఎండిపోలేదన్నారు. కేసీఆర్ పాలనలో ఎండాకాలం కూడా చెరువులు, కుంటలు మత్తళ్లు దూకే వని పేర్కొన్నారు. నీళ్లు లేక ఎండిపోతున్న పాలేరు రిజ ర్వాయర్, నేలకొండపల్లిలో సాగునీరు అందక ఎండిన పంట పొలాలను చూసి వచ్చామని, రైతన్నల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. కేసీ ఆర్ పదేళ్ల పాలనకు భిన్నంగా రేవంత్ పరిపాలన కొన సాగుతున్నది, ఆ పదేళ్ల రైతులు, ప్రజలు కరెంట్, సాగు, తాగురు పుష్కలంగా అందుబాటులో ఉండి సంతోషిస్తే, ఇప్పుడు విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని వ్యాఖ్యానించారు. పంటలు ఎండిపోయి విలపిస్తున్న రైతున్నలకు ఎకరాకు రూ.30 వేల చొప్పున నష్టపరి హారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధి కారంలో ఉన్నప్పుడు గౌరవ మర్యాదలు అందుకున్న నాయకులు ఈ కష్టకాలంలో పార్టీని వీడివెళ్లడం సమం జసం కాదన్నారు. బీఆర్ఎస్ సెక్రటరీ జనరల్ పార్టీని వీడివెళ్లడం తీవ్ర విచారకరమన్నారు. నామాను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

### జిల్లా ప్రజల పక్షాన బీఆర్ఎస్ నిలబడుతుంది
**– ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ అధ్యక్షుడు తాతా మధుసూదన్**



ఖమ్మంజిల్లా రైతుల ప్రయోజనాలు కాపాడడం కోసం బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకత్వం ముందుండి పోరాడుతుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆ ర్ఎస్ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపు కోసం జిల్లా నాయకత్వం మొత్తం ఐక్యంగా పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. పార్టీ అధినేత కేసీఆర్ రైతు లకు అండగా ప్రచారం చేయడానికి పలు జిల్లాల పర్య టనకు బయలుదేరారని ఆయనకు మద్దతుగా, అండగా జిల్లా నాయకత్వం ఉంటుందన్నారు. ఎంపీ నామా బీఆ ర్ఎస్ పార్టీ లోక్‌సభ పక్షనేతగా ఉండి ఖమ్మం జిల్లా ప్రజలందరికీ సుపరిచితుడని, ఈ జిల్లా రాజకీయాల్లో ఒక సీనియర్ నాయకుడుగా ఉండి ఎక్కడ కూడా ఎలాంటి మచ్చలేని వ్యక్తిగా పేరు సంపాదించారని అన్నారు. జిల్లా ప్రజలకు, ఇదే కరువు కాలంలో గతంలో తెలంగాణ రాకముందు, తన నామా సేవా ట్రస్టు ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టారని, ట్యాంకర్ల ద్వారా ఈ జిల్లా ప్రజలకు సేవలు అందించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సందర్భంలో బిల్లు పెడితే మొట్టమొదటి ఓటేసిన వ్యక్తి నామా అని గుర్తుచేశారు.



### ముందుచూపు లేని కారణంగానే కరువు
**– మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య**



కాంగ్రెస్ నాయకులకు ముందుచూపు, ప్రణాళికలేని కారణంగానే జిల్లాలో రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించలేని పరిస్థితి ఉందని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. ప్రభుత్వం వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. వంద రోజుల్లో ప్రజలకు ఏమి చేయలేని దద్దమ్మ ప్రభుత్వం అన్నారు. నామామ గెలుపు కోసం నాయకులు మొత్తం ఐక్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వర రావు, బానోత్ మదన్‌లాల్, మెచ్చా నాగేశ్వరరావు, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, నగర మేయర్ పును కొల్లు నీరజ, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూ షణం, కొండబాల కోటేశ్వరరావు, కోనేరు చిన్ని, బానోత్ చంద్రావతి, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజ య్‌కుమార్, నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు తది తరులు పాల్గొన్నారు.